# వేరు కాపురం

మినీ కథ



సర్వజిత్ — శోభా పేరిందేవి.

"అమ్మా!"

పెద్ద కోడలితో కలిసి డైనింగ్ టేబుల్ మీది వస్తువులు వంటింట్లోకి సర్దుతున్న సునీత ఆగింది.

"మేము మార్చి ఫస్ట్ నుండి తార్నాక వెళ్లిపోతున్నామమ్మా" అన్నాడు పెద్ద కొడుకు ప్రవీణ్.

"తార్నాకా?!"

"అవునమ్మా! ఇక్కడి నుండి ఆఫీసుకు వెళ్లిరావడానికి ప్రమద బాగా కష్టపడుతోంది. అయినా తను పాపం నోరు తెరిచి ఆ మాట ఎప్పుడూ చెప్పలేదనుకో! నేనే ఈ మధ్య తనకి ఆపరేషన్ కూడా జరిగిందని ఇల్లు చూశాను"

సునీత కోడలు ప్రమద పని ఉన్నట్లుగా పక్క గదికి వెళ్లిపోవడం చూసి ప్రమదకి నవ్వొచ్చింది.

ప్రమద ఎంత అదృష్టవంతురాలు. ఆమె ఎక్కడ కందిపోతుందో అని ప్రవీణ్ ఎంతో అపురూపంగా చూసుకుంటాడు.

నిన్నగాక మొన్న పెళ్లయిన సుగుణ్ మాత్రం ప్రవీణ్ తరహాలో ఉండడు. అందుకే స్ఫూర్తి తనే భర్త తరఫు నుండి కూడా మాట్లాడుతుంది. అందుకే రాత్రి తనతో చెప్పేసింది "అత్తయ్యా మేము కొత్త ఇంటికి మారిపోతున్నామండీ! మా పెళ్లికి వచ్చిన ప్రెజెంట్స్, మా వాళ్లిచ్చిన సారె సామాన్లూ వృథా అయిపోయి అటకమీదికి చేరిపోకుండా సద్వినియోగం అవుతాయి. ఇక్కడెలాగూ బావగారూ వాళ్లు మీకు తోడుగా ఉన్నారు కూడానూ!"

ఇద్దరు కొడుకుల వేరు కాపురాలను గురించి భర్తకి చెప్పింది.

"అయ్యో అదేంటి సునీతా నాలాగే నా పిల్లలకీ పెద్దవాళ్లతో కలిసి ఉండడం ఇష్టం లేదనుకున్నాను" అన్నాడు.

"ఎక్కడో ఓ చోట వాళ్లు సుఖంగా ఉండడమేగా మనకి కావలసినది" అంది సునీత.

ఫస్ట్ తారీఖు వచ్చింది.

పిల్లలిద్దరూ ఒకేరోజున వేరు వేరుగా వెళ్లిపోయారు.

చుట్టాలు, స్నేహితులూ సునీత

ఎంతో దురదృష్టవంతురాలని జాలి పడ్డారు.

అత్తామామల అధికారం, మరుదులూ, ఆడబిడ్డల పెత్తనం ఆమెని ఎన్నో ఏళ్లపాటు వేధింపుకి గురిచేశాయి. అది చూసి అప్పట్లోనే అందరూ ఆమె దురదృష్టానికి జాలిపడ్డారు.

నిజంగా తను ఎంతో దురదృష్టవంతురాలని ఆ రోజుల్లో సునీత కుమిలిపోయేది.

కానీ ఇప్పుడు ఆమెకి ఎంతో ఆనందంగా ఉంది. కోడలు ఉద్యోగానికెళ్తే ఇల్లు కాపలాకాస్తూ మనవడిని చూసుకోనక్కర్లేదు. పిల్లలకి ఇష్టమైనవి వండుతూ మనవలకి టిఫిన్లు చేస్తూ వంటింట్లో మగ్గిపోనవసరం లేదు. తను అనే వ్యక్తి ఉన్నట్లే మర్చిపోయి సమిష్టి కుటుంబం కోసం సదా శ్రమపడి పోనవసరం లేదు.

50 ఏళ్లకైనా తను స్వేచ్ఛాస్వాతంత్ర్యాలను పొందగలిగింది. తన బ్రతుక్కింక ఓ అర్థం కల్పించుకో గలుగుతుంది.

తనలాంటి ఆడవాళ్లంతా పిల్లలు దూరమయ్యారే అని దీనంగా మారిపోకూడదు. దివ్యంగా శేషజీవితాన్ని గడపగలగాలి. ఇన్నేళ్లుగా అణగారిన ఆశలూ, ఆశయాలకు రూపాన్నివ్వాలి అనుకుంది ఎంతో సంతోషంగా సునీత. ●


శ్రీ శ్రీ శ్రీ

**మహిమగల సిద్ధ ఉంగరము ఉచితం**

మీరు చింతించుచున్నారా? ఈ రోజే మీరు మీ విచారాన్ని మర్చిపోండి. ఉంగరాన్ని ధరించుటవల్ల మీరు కోరుకున్న స్త్రీ లేదా పురుషులు మీ వశమవగలరు. వ్యాపారము నందు లాభం, కోర్టు వ్యవహారములందు జయము, పరీక్షలయందు ఉత్తీర్ణత, ఉన్నతమైన ఉద్యోగం, రోగము నుండి విముక్తి, కోరుకున్న వివాహము మరియు మీ సమస్త కోర్కెలు గ్యారంటీగా నెరవేరగలవు. వెంటనే పేరు, రాశి వ్రాస్తూ ఉంగరాన్ని ఫ్రీగా పొందండి. మరియు మీ జీవితాలను సుఖమయము చేసుకోండి.

**PRACHAND ASHRAM (T/8)**

P.O. MAIRA BARITH (GAYA)